# భారతదేశం..'ఐటీయూ'లో కీలకం

## ప్రపంచ సైబర్ భద్రత సూచీ- 2024

- అంతర్జాతీయ టెలీకమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ) విడుదల చేసిన గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ ఇండెక్స్ (జీసీఐ) 2024(5వ ఎడిషన్)లో భారతదేశం అగ్రస్థానం (టైర్-1 హోదా)లో నిలిచింది.
- ఐటీయూ ఈ ఇండెక్స్‌ను ప్రపంచదేశాలు సైబర్ భద్రతకు సంబంధించి ఎటువంటి చర్యలు చేపడుతున్నాయని అంచనా వేయడానికి ప్రతి సంవత్సరం ప్రచురిస్తుంది.
- 100 పాయింట్లకు 98.49 స్కోర్‌ను దక్కించుకుని, ప్రపంచంలోకెల్లా సైబర్ సెక్యూరిటీ సంబంధిత విధానాల్లో దృఢమైన నిబద్ధతను చాటిచెబుతూ, ఆదర్శ ప్రాయ దేశాల' సరసన స్థానాన్ని సంపాదించింది.
- గ్లోబల్ సైబర్‌సెక్యూరిటీ ఇండెక్స్ (జీసీఐ)- 2024లో నోడల్ ఏజెన్సీగా దేశానికి ప్రాతినిథ్యం వహిస్తున్న టెలీకమ్యూనికేషన్ల (డీవోటీ) విభాగం కీలకపాత్ర పోషించింది.
- చట్టపరమైన, సాంకేతికపరమైన, సంస్థాగతపరమైన, సామర్థ్య పెంపు, సహకారం మొదలైన అయిదు అంశాల ఆధారంగా ప్రపంచ సైబర్ భద్రతా సూచీ-2024ను రూపొందించారు.
- టైర్-1 రోల్ మోడలింగ్ కేటగిరీ దేశాలు: ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఇండోనేషియా, జపాన్, మలేషియా, పాకిస్థాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం.
- ఐటీయూ 2014లో మొదటిసారి ఈ ఇండెక్స్‌ను రిలీజ్ చేసింది.
- భారతదేశం చేపడుతున్న సైబర్ సెక్యూరిటీ ఇనిషియేటివ్స్
- ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (CERT-In): ఇది సైబర్ సెక్యూరిటీ సంఘటనలకు ప్రతిస్పందించడానికి జాతీయ ఏజెన్సీగా నియమించబడింది.
- సెక్టోరల్ కంప్యూటర్ ఇన్సిడెంట్ రెస్పాన్స్ టీమ్ (SCIRT): ఇవి రంగాల వారీగా నిర్దిష్ట సాంకేతిక మద్దతును ఇవ్వడం, జరిగిన సంఘటనను రిపోర్టింగ్ చేసి సమాచారాన్ని అందించడంతో పాటు భారతదేశ సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తాయి.
- పవర్, థర్మల్, హైడ్రో, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, గ్రిడ్ ఆపరేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ రంగాల కోసం సెక్టోరల్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు (SCERT) ఏర్పాటు చేశారు.
- నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ (NCIIPC): ఇది విద్యుత్ రంగంతో సహా దేశంలోని కీలకమైన సమాచార మౌలిక సదుపాయాలకు భద్రతను ఇచ్చేందుకు స్థాపించబడింది.
- ఈ కార్యక్రమాలన్నీ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖచే అమలు చేయబడుతున్నాయి.


**అంతర్జాతీయ టెలీకమ్యూనికేషన్ యూనియన్**

- ఇది 1865లో ఇంటర్నేషనల్ టెలిగ్రాఫ్ యూనియన్‌గా స్థాపించగా, 1947లో ITU ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీగా మారింది.
- ఇది గ్లోబల్ టెలీకమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ICT) సేవలకు సంబంధించి ప్రభుత్వాలు, ప్రైవేట్‌రంగ సంస్థల మధ్య సమన్వయం చేసే అంతర్ ప్రభుత్వ సంస్థగా పనిచేస్తుంది.
- **సభ్య దేశాలు:** 193 దేశాలు, 1000 కంటే ఎక్కువ కంపెనీలు, విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ సంస్థలు ఇందులో సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి.

**విధులు :**

- ప్రపంచ రేడియో స్పెక్ట్రమ్, ఉపగ్రహ కక్ష్యలను కేటాయించడం.
- టెలీకమ్యూనికేషన్/ICTకి సంబంధించి సాంకేతిక ప్రమాణాల సమన్వయ పరచడం.
- ప్రపంచవ్యాప్తంగా తక్కువస్థాయిలో సేవలందించే కమ్యూనిటీల్లో ICTలకు అవకాశాలను మెరుగుపరచడం.

**భారతదేశం, ITU :** భారతదేశం 1869 నుంచి ITU లో క్రియాశీల సభ్యురాలిగా 1952 నుంచి ITU కౌన్సిల్‌లో సాధారణ సభ్యురాలిగా ఉంది.
ప్రధాన కార్యాలయం: జెనీవా, స్విట్జర్లాండ్



## ఫ్యాక్ట్ చెక్ యూనిట్లు రాజ్యాంగ విరుద్ధం

- సామాజిక మాధ్యమ వేదికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చే నకిలీ, తప్పుడు సమాచారాన్ని గుర్తించేందుకు ఫ్యాక్ట్ చెక్ (నిజ నిర్ధారణ) యూనిట్లను ఏర్పాటు చేసేందుకు సమాచార సాంకేతిక నిబంధనల (ఐటీ రూల్స్)కు చేసిన సవరణలు రాజ్యాంగ విరుద్ధమని బొంబాయి హైకోర్టు స్పష్టం చేసింది.
- ఈ సవరణలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 19 (భావ ప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం), ఆర్టికల్ 19 (1)(జీ) (వృత్తి స్వేచ్ఛ, హక్కు) లు ఉల్లంఘించబడుతున్నాయని బొంబాయి హైకోర్టు జస్టిస్ ఏఎస్ చందూర్కర్ తీర్పునిచ్చారు.

**కేసు నేపథ్యం:**

- సామాజిక మాధ్యమాలు/పోర్టల్స్ వంటి ఆన్‌లైన్ వేదికల్లో నకిలీ, తప్పుడు సమాచారాన్ని గుర్తించి, వాటిని అడ్డుకునేందుకు ఎఫ్‌సీయూలను తీసుకొస్తామని గతంలో కేంద్రం ప్రభుత్వం పేర్కొంది. అందుకోసం ఐటీ రూల్స్-2021కు పలు సవరణలు చేసింది. అయితే ఈ సవరించిన కొత్త నిబంధనలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయంటూ ఐటీ నిబంధనల చెల్లుబాటును సవాల్ చేస్తూ ప్రముఖ హాస్య నటుడు కునాల్ కమ్రా, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తదితరులు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై జనవరిలో విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్, భిన్నాభిప్రాయాలతో తీర్పునిచ్చింది. ఇద్దరు న్యాయమూర్తుల్లో ఒకరు సవరణ నిబంధనలను తోసిపుచ్చగా, మరో న్యాయమూర్తి వాటిని సమర్థించారు. దీంతో ఈ కేసు మూడో న్యాయమూర్తి వద్దకు వెళ్లింది. కేసును పరిశీలించిన న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ చందూర్కర్ శుక్రవారం కేంద్రం చేసిన ఐటీ రూల్స్ సవరణలను కొట్టివేస్తూ తన తీర్పును వెలువరించారు.
- ఫ్యాక్ట్ చెక్ యూనిట్లు(ఎఫ్‌సీయూ) ఏమి చేస్తాయి : ఫ్యాక్ట్ చెక్ యూనిట్లు సామాజిక మాధ్యమాలు/పోర్టల్స్ వంటి ఆన్‌లైన్ వేదికల్లో వచ్చిన ఏదైనా సమాచారాన్ని నకిలీ లేదా తప్పుదోవ పట్టించే సమాచారం అని నిర్ధారిస్తే, ఆ సమాచారాన్ని సామాజిక మాధ్యమ వేదికలు/పోర్టల్స్ తక్షణమే తొలగించాల్సి ఉంటుంది. లేదా ఆ అభిప్రాయాలతో తమకు ఏమాత్రం సంబంధం లేదని (డిస్‌క్లైమర్) పేర్కొనాల్సి ఉంటుంది. రెండో దాన్ని ఎంచుకుంటే ప్రభుత్వం తీసుకునే చట్టపరమైన చర్యలకు ఆయా వేదికలు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

కరెంట్ అఫైర్స్






## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం

- ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని కేంద్రప్రభుత్వం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో పీఎం విశ్వకర్మ పథకం తొలి వార్షికోత్సవం జరిగింది.
- 18 రంగాలకు చెందిన హస్తకళాకారులకు, సంప్రదాయ చేతివృత్తి కళాకారులకు సంపూర్ణ సహకారాన్ని అందించి స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో 2023, సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి పీఎం విశ్వకర్మ పథకాన్ని కేంద్రప్రభుత్వం ప్రారంభించింది.
- పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చి ఆర్థిక సహకారాన్ని పూర్తిగా బ్యాంకుల ద్వారా అందించి, స్వావలంబన దిశగా నడిపించాలన్నదే ఈ పథకం ఉద్దేశం.
- పనిముట్ల కొనుగోలు కోసం ఇ-వోచర్ల ద్వారా రూ.15,000 వరకు అందిస్తారు.
- లబ్ధిదారులు తమ వ్యాపార కార్యకలాపాల అభివృద్ధికి రూ. 3 లక్షల వరకు పూచీకత్తు లేని రుణం పొందవచ్చు. తొలివిడత కింద 18 నెలల కాలవ్యవధితో రూ. లక్ష, మలివిడతలో 30 నెలల కాల వ్యవధితో రూ. 2 లక్షలు పొందవచ్చు. లబ్ధిదారులు ఈ రుణంపై 5% వడ్డీ చెల్లిస్తే సరిపోతుంది. ప్రభుత్వం 8% భరిస్తుంది.
- ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 20 లక్షల మంది తమ పేర్లను ఈ పథకం కింద నమోదు చేసుకున్నారు. దాదాపు 8 లక్షల మంది శిక్షణా కేంద్రాల్లో శిక్షణ పొందారు.
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని అమలుచేస్తుంది.

## ప్రపంచ నదుల దినోత్సవం 2024

- పర్యావరణ పరిరక్షణలో నదుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నాలుగో ఆదివారం ప్రపంచ నదుల దినోత్సవంగా నిర్వహిస్తారు.
- 2005లో ఐక్యరాజ్యసమితి ప్రారంభించిన వాటర్ ఫర్ లైఫ్ డెకేడ్ నేపథ్యంలో భూమి పై ఉన్న నీటి వనరులను పరిరక్షించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.
- 19వ ప్రపంచ నదుల దినోత్సవం 2024 థీమ్ : వాటర్‌వేస్ ఆఫ్ లైఫ్
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులను పరిరక్షించాలన్న లక్ష్యంతో 2005లో మొదటిసారి ప్రపంచ నదీ దినోత్సవాన్ని ప్రారంభించారు.
- ప్రపంచవ్యాప్తంగా 1,50,000 నదులు ఉండ గా బంగ్లాదేశ్‌లో అత్యధికంగా 700 నదులు ఉన్నాయి. ఆ తర్వాత రష్యా, చైనా, బ్రెజిల్, భారతదేశం, అమెరికాలో ఉన్నాయి.
- ప్రపంచంలోనే పొడవైన నది : నైల్ నది (6650 కి.మీల పొడవు)
- దేశంలో ప్రధాన, చిన్న నదులతో సహా దాదాపు 200 నదులున్నాయి.
- దేశంలో అతిపెద్ద నది: గంగా నది (2525 కి.మీ ల పొడవు )
- నదుల(RIVERS) గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని పొటమాలజీ' అని అంటారు.
- 6వ ఈయూ-ఇండియా వాటర్ ఫోరమ్



- సెప్టెంబర్ 18న న్యూఢిల్లీలో జరిగిన 6వ ఈయూ-ఇండియా వాటర్ ఫోరమ్‌లో భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్థిరమైన నీటి నిర్వహణలో సహకారాన్ని పెంపొందించుకునేందుకు అంగీకరించాయి.
- సుస్థిర పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే నదీ పరీవాహక నిర్వహణ, ప్రోత్సాహక ఆవిష్కరణలు, సాంకేతికత బదిలీలో సహకారానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.
- ఇండియా-ఈయూ వాటర్ పార్టనర్‌షిప్ (IEWP) నీటి నిర్వహణలో సాంకేతిక, శాస్త్రీయ, విధాన ఫ్రేమ్‌వర్క్‌లను మెరుగుపరచడమే లక్ష్యంగా 2016లో ఏర్పాటైంది.
- IEWP నదీ పరీవాహక నిర్వహణ, వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, నీటి పాలన వంటి కీలక అంశాల్లో ప్రభావవంతమైన, స్థిరమైన పరిష్కారాలను రూపొందించడంపై దృష్టి సారిస్తుంది.
- IEWP కింద, EU, భారతదేశం, గంగా నదీ పరీవాహక ప్రాంతాల్లో నదీ నిర్వహణపై సహకరిస్తున్నాయి.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### జార్ఖండ్ యూనివర్సిటీలో...

**రాంచీలోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జార్ఖండ్ (సీయూజే) డైరెక్ట్ ప్రాతిపదికన నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 33
- **పోస్టులు:** సెక్షన్ ఆఫీసర్, ప్రైవేట్ సెక్రటరీ, జూనియర్ ఇంజినీర్, ఎల్‌డీసీ/యూడీసీ, ల్యాబొరేటరీ అసిస్టెంట్, అటెండెంట్ (ల్యాబొరేటరీ/లైబ్రరీ) తదితరాలు
- **అర్హత:** పదో తరగతి, 10+2, పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, బీఎస్సీ, బీఈ/బీటెక్ (సివిల్/మెకానికల్/ఎలక్ట్రికల్) ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయోపరిమితి:** 27 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక:** రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 8
- **వెబ్‌సైట్:** www.cuj.ac.in

### బెల్‌లో..

**బెంగళూరులోని ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** సీనియర్ అసిస్టెంట్ ఇంజినీర్, సీనియర్ అసిస్టెంట్ ఫెసిలిటీ ఆఫీసర్
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా (ఎలక్ట్రానిక్స్/మెకానికల్/ఎలక్ట్రికల్), డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 15
- **వెబ్‌సైట్:** https://bel-india.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్ ప్రత్యేకం : జాగ్రఫీ, తెలంగాణ చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఏ కాకతీయ రాజులకు 'రాయ గజకేసరి' బిరుదులున్నాయి?

**మధ్యయుగ తెలంగాణ చరిత్ర**

పోటీ పరీక్షల ప్రత్యేకం
**చరిత్ర బిట్స్**



**1. రుద్రదేవుడి సైనిక విజయాల గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. రుద్రదేవుడి యుద్ధంలో నలగామ రాజుకు మద్దతునిచ్చి మాచర్ల పాలకుడు మల్లిదేవుడిని ఓడించాడు
బి. నాదెండ్ల రాజధానిగా పాలిస్తున్న కొండ పడమటి రాజులను ఓడించాడు
సి. వెలనాటి చోడరాజ్యంపై దండెత్తి పృథ్వీశ్వరుడిని ఓడించాడు
డి. నగనూరు పాలకుడు దొమ్మరాజు, పొలవాస రాజైన మేడరాజును, కాలచూరి రాజు మల్లిగదేవుడిని ఓడించాడు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

**2. కాకతీయ వంశమూల పురుషులుగా భావిస్తున్న వారికి సంబంధించి వివిధ ఆధారాలను సరిగా జతపరచండి.**
ఎ. కరికాల చోళుడు 1. మైలాంబ వేసిన బయ్యారం శాసనం
బి. వెన్న భూపతి 2.మాగల్లు శాసనం
సి. కాకర్త్య గుండన 3. కాసే సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్ర
డి. మాధవ వర్మ 4. గణపతి దేవుని గరవపాడు తామ్ర శాసనం
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**3. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. పల్నాటి యుద్ధంలో నలగామ రాజుకు సహాయపడ్డ కాకతీయ రాజు రుద్రమదేవుడు
బి. కాకతీయ సామ్రాజ్యంపై మహమ్మదీయులు 8 సార్లు దండయాత్ర చేశారని తెలిపేది కలువచేరు శాసనం
సి. కాకతీయ కాలంలో వేశ్యలపై విధించే పన్ను గణాచారి
డి. కంచిపై దండెత్తి అపార సంపదను కొల్లగొట్టిన కాకతీయ రాజు గణపతి దేవుడు
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

**4. కింది వాటిలో గణపతి దేవుడి బిరుదులను గుర్తించండి.**
ఎ. సకల దేశ ప్రతిస్థాపనాచార్య
బి. చూడకటక చూరాకార
సి. రాయగజకేసరి
డి. పృథ్వీశ్వర శర : ఖండక క్రీడా వినోద
ఇ. సమాధిగత పంచమహాశబ్ద
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి, ఇ
3) బి, సి, డి, ఇ 4) ఎ, సి, డి, ఇ

**5. విశ్వేశ్వర శివుడు కింది ఏ కాకతీయ రాజులకు గురువుగా ఉన్నాడు?**
ఎ. గణపతి దేవుడు బి. రుద్రమదేవి
సి. మొదటి ప్రతాపరుద్రుడు
డి. రెండో ప్రతాపరుద్రుడు
1) సి, డి 2) ఎ, బి
3) బి, సి 4) పైవన్నీ

**6. గణపతి దేవుడు గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. ఓరుగల్లులో కోట నిర్మాణాన్ని ప్రారంభించాడు
బి. విదేశీ వ్యాపారస్తులకు రక్షణ కల్పిస్తానని 1244లో మోటుపల్లి అభయ శాసనాన్ని వేశాడు
సి. 1255 రాజధానిని హనుమకొండ నుంచి ఓరుగల్లుకు మార్చాడు
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) సి

**7. రుద్రదేవుడి గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. రుద్రదేవుడు మెట్టవాడ శాసనం, గణపేశ్వర శాసనాలు వేశాడు
బి. హనుమకొండలో వేయిస్తంభాల గుడిని, ఒక చెరువును నిర్మించాడు
సి. రుద్రదేవుడు నీతిసారం, సరస్వతి విలాసం అనే సంస్కృత గ్రంథాలు రచించాడు
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) పైవన్నీ సరైనవే

**8. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. స్వాతంత్ర్య కాకతీయులు ఆంధ్రదేశాధీశ్వర అనే బిరుదు తీసుకున్నారు
బి. తొలి కాకతీయులు మహామండలేశ్వర అనే బిరుదు తీసుకున్నారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**9. శివదేవయ్య రాసిన పురుషార్థసారం ప్రకారం కింది ఏ కాకతీయ రాజులు చాతుర్వర్ణ సమర్థణకు కట్టుబడి ఉన్నారు?**
ఎ. రుద్రదేవుడు
బి. రెండో ప్రోలరాజు
సి. గణపతి దేవుడు
డి. రుద్రమదేవి
1) ఎ, బి, సి 2) సి, డి
3) ఎ, డి 4) ఎ, బి, డి

**10. కింది గ్రంథాలు వాటి రచయితలను జతపరచండి.**
ఎ. బద్దెన 1. సకల నీతి సమ్మతం
బి. మొదటి ప్రతాపరుద్రుడు 2. చాతుర్వర్ణ చింతామణి
సి. హేమాద్రి 3. నీతిసారం
డి. మడికి సింగన 4. నీతి శాస్త్ర ముక్తావళి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**11. కింది వాటిలో ఏ కాకతీయ రాజులకు రాయ గజకేసరి బిరుదులు ఉన్నాయి?**
ఎ. మొదటి ప్రతాపరుద్రుడు
బి. రెండో ప్రతాపరుద్రుడు
సి. గణపతి దేవుడు డి. రుద్రమదేవి
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) బి, సి, డి

**12. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. కాకతీయుల మంత్రులు, ఉన్నతాధికారులను తీర్థులు అంటారు
బి. మడికి సింగన సకల నీతి సమ్మతంలో 18 మంత్రి తీర్థుల ప్రస్తావన ఉంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**13. కాకతీయుల కాలం నాటి పన్నులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. ముదార 1. నూనెలపై వేసే పన్ను
బి. ముద్ర సుంకం 2. నీటి పన్ను
సి. పుల్లరి 3. ఉప్పు పన్ను
డి. కోరు 4. పశువుల మేతపై పన్ను
1) ఎ-3, బి-1, సి-4, డి-2
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**14. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1) అప్పనం అనేది రాజుకు కానుకల రూపంలో చెల్లించే పన్ను
2) అంతరాయం అనేది పోకతోటల పైన విధించే పన్ను
3) అడ్డపట్టు అనేది సంతలో వ్యాపారస్తులపై విధించే పన్ను
4) ఆలం అనేది ఇంటి పన్ను

**15. కాకతీయుల న్యాయపాలన గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. కాకతీయుల కాలంలో న్యాయపాలనకు మూలం యజ్ఞవాల్క్యస్మృతి, విజ్ఞానేశ్వరీయం
బి. న్యాయమూర్తులను సముద్రిత, ప్రాడ్వివాక్కులు అనేవారు
సి. వివాదాల్లో కీలక పాత్రను పోషించిన కుల సంఘాలను సమయసభలు అనేవారు
డి. ప్రతిష్ఠిత, అప్రతిష్ఠత అనే రెండు రకాల న్యాయస్థానాలు ఉండేవి
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

**16. కాకతీయుల కాలంలోనే నేర నిర్ధారణకు ద్వి పరీక్షలను నిర్వహించేవారు. అయితే కింది పేర్కొన్న కులాల వారికి నిర్వహించే దివ్య పరీక్షలకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.**
1) శూద్రులు - విష దివ్య
2) వైశ్యులు - జల దివ్య
3) బ్రాహ్మణులు - తప్తమస్క దివ్య
4) క్షత్రియులు - అగ్నిదివ్య

**17. కాకతీయుల వ్యాపార వాణిజ్యాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ఆగ్నేయాసియా, బర్మా, చైనా, మధ్య ఆసియా, శ్రీలంక దేశాలతో విదేశీ వాణిజ్యం చేశారు
బి. స్వదేశీ వాణిజ్యం ప్రధానంగా సంతల్లో కొనసాగేది
సి. వ్యాపార సంఘాలను శ్రేణి లేదా సమయం అని పిలిచేవారు
డి. ఈ శ్రేణులను పెక్కండ్రు అని కూడా అనేవారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

**18. కాకతీయుల కాలంనాటి గ్రామదేవతలకు సంబంధించి సరైనవి గుర్తించండి.**
ఎ. యుద్ధ దైవంగా మైలారు దేవుడిని పూజించారు
బి. పిల్లలను ప్రసాదించే దేవతగా ఎల్లమ్మను ఆరాధించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరైనవి కావు

**19. కాకతీయుల కాలంనాటి ప్రముఖ జైనాలయాలు అవి ఉన్న ప్రాంతాలను జతపరచండి.**
ఎ. శ్వేతాంబర జైనాలయాలు 1. చిలుకూరు - రంగారెడ్డి జిల్లా
బి. త్రికూట జైనబసది 2. కొలనుపాక - యాదాద్రి భువనగిరి జిల్లా
సి. దుద్దమల్ల జైనాలయం 3. బెక్కల్లు - వరంగల్ జిల్లా
డి. పార్శ్వనాథ ఆలయం 4. శనిగరం - కరీంనగర్ జిల్లా
1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**20. కింది తిక్కన రచనలను గుర్తించండి.**
ఎ. దశకుమార చరిత్ర
బి. విజయసేనం
సి. నిర్వచనోత్తర రామాయణం
డి. కృష్ణ శతకం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ

**21. కింది రచనలు వాటిని అంకితం తీసుకున్న స్వీకర్తలకు సంబంధించి సరైనవి గుర్తించండి.**
ఎ. మారన- మార్కండేయ పురాణం 1. జంగమ మల్లికార్జునుడు
బి. నన్నెచోడుడు - కుమార సంభవం 2. గుండన మంత్రి
సి. తిక్కన - నిర్వచనోత్తర రామాయణం 3. నాగయ గన్న మంత్రి
డి. మంచన - కేయూరబాహుచరిత్ర 4. మనుమసిద్ధి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**22. కాకతీయుల కాలంలో శైవ మతవ్యాప్తి గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. శైవ మతాన్ని ప్రచారం చేయడానికి గోళకి మఠాలు వెలిశాయి
బి. వీటిని శుద్ధ శైవశాఖకు చెందిన సద్భవ శంభు స్థాపించాడు
సి. విశ్వేశ్వర శివుడు గోళకి మఠాధిపతిగా వ్యవహరించాడు
డి. గోళకి మఠానికి అనుబంధంగా విద్యాలయాలు, ఆసుపత్రులు నిర్వహించేవారు
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైనన్నీ సరైనవే

**23. కింది వాక్యాల్లో సరికానిదాన్ని గుర్తించండి.**
1) సంగీత సారం అనే సంగీత గ్రంథాన్ని విద్యారణ్య స్వామి రచించారు
2) సంస్కృతంలో ప్రేమాభిరామం నాటకాన్ని రాసింది రావిపాటి త్రిపురాంతకుడు
3) మార్కండేయ పురాణం తిక్కన శిష్యుడైన కేతన రచన
4) కాకతీయుల కాలంనాటి ప్రజల ప్రధాన వినోదం తోలుబొమ్మలాట

**24. కింద పేర్కొన్న ప్రసిద్ధ ఆలయాలు వాటి నిర్మాతలను జతపరచండి.**
ఎ. పద్మాక్షి ఆలయం - హనుమకొండ 1. రామేశ్వర దీక్షితులు, విశ్వేశ్వర శివుడు
బి. ముక్తేశ్వరాలయం - కాశీశ్వరం 2. గణపతి దేవుడు
సి. స్వయంభు లింగాలయం - ఓరుగల్లు 3. రేచర్ల నామిరెడ్డి
డి. ఎరకేశ్వరాలయం - పిల్లలమర్రి 4. రెండో ప్రోలరాజు
1) ఎ-4, బి-1, సి-2, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-2, సి-3, డి-1

**25. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. రెండో ప్రతాపరుద్రుడి ఆస్థాన నర్తకి మాచల్‌దేవి గురించి క్రీడాభిరామం గొప్పగా వర్ణిస్తుంది
బి. జాయపసేనాని వేసిన చేబ్రోలు శాసనంలో సానులు, వ్యభిచారిణుల గురించి ప్రస్తావన ఉంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండు కావు

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.4 | 2.2 | 3.4 | 4.1 | 5.2 |
| 6.2 | 7.3 | 8.3 | 9.2 | 10.4 |
| 11.3 | 12.3 | 13.1 | 14.4 | 15.4 |
| 16.3 | 17.4 | 18.3 | 19.1 | 20.3 |
| 21.2 | 22.4 | 23.3 | 24.1 | 25.3 |

**డా.మంతెన రవికుమార్**
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

